# అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

- సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేశ్ వ్యాస్

పెద్దపల్లి, అక్టోబర్30: రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను సజావుగా నిర్వహించేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేశ్ వ్యాస్ సూచించారు. సోమవారం న్యూఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేశ్ వ్యాస్ పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాఉ. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషన్ సీఈవో వికాస్ రాజ్, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొనగా, పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, రామగుండం పోలీస్ కమిషనర్ రెమో రాజేశ్వరి, డీసీపీ ఎం చేతన, రిటర్నింగ్ అధికారులు హాజరయ్యారు. సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన పాటించాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందించాలని, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. అభ్యర్థుల సమక్షంలో ఈవీఎంలను రెండో ర్యాండమైజేషన్ చేపట్టాలని , అభ్యర్థులు అధికంగా ఉంటే సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. పోలింగ్‌కు ముందుగానే ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలని, ఈవీఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించాలన్నారు. ఈవీఎం యంత్రాలు తరలించే అధికారులకు అవసరమైన భద్రత కల్పించాలని పోలీస్ అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులకు ప్రత్యేక వసతులు కల్పించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులకు, అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించామన్నారు. సీ- విజల్ యాప్‌ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్లాలని ఆదేశించారు. ఎన్నికల తనిఖీలలో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, జిల్లాలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీ ప్రతి రోజు వచ్చే అప్పీల్ పై చర్చించి నిర్ణయం తీసుకోవాలని, 10 లక్షల కంటే అధికంగా నగదు జప్తు చేసిన సమయంలో ఐటీ అధికారులకు సమాచారం అందించాలన్నారు. నవంబర్ 3 నుంచి ఎన్నికల పరిశీలకుల క్షేత్రస్థాయి పర్యటన ఉంటుందన్నారు.వీసీలో రిటర్నింగ్ అధికారులు జే అరుణశ్రీ, మధుమోహన్, హనుమా నాయక్, ఏసీపీలు ఎడ్ల మహేశ్, శ్రీనివాస్‌రావు అధికారులు పాల్గొన్నారు.



వీసీలో పాల్గొన్న కలెక్టర్, సీపీ

## ఆర్జీ-1 ఎస్ అండ్ పీసీ సమీక్ష సమావేశం

గోదావరిఖని, అక్టోబర్ 30ః సింగరేణి ఆర్జీ1 జీఎం కార్యాలయంలో రామగుండం, బెల్లంపల్లి రీజీయన్ల సెక్యూరిటీ అధికారులతో సింగరేణి సీఎస్ఓ శశిధర్ రాజ్, ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్‌లు సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. రాబోయ సాధారణ ఎన్నికలు, సింగరేణి యూనియన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సింగరేణి ఎస్ అండ్ పీసీ చేపట్టాల్సిన ప్రణాళికలు, పాటించాల్సిన బాద్యతల గురించి సమీక్షించారు. ఏలాంటి ఐఆర్ సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు. ఉత్పత్తి, ఉత్పాదకతకు ఏలాంటి ఆటంకం కలగకుండా చూడాలని, సంస్థ ఆస్తులను కాపాడుటలో చురుకుగా ఉండాలని, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన ప్రణాళికలపై చర్చించారు. కార్యక్రమంలో ఎస్ఓ వీరారెడ్డి, లక్ష్మీనారాయం, రవి, వరప్రసాద్, మురళీకృష్ణ తదితరులు ఉన్నారు.

## ఖని ఫొటో గ్రాఫర్‌కు జాతీయ అవార్డు

గోదావరిఖని, అక్టోబర్ 30ః గోదావరిఖనికి చెందిన కొండ దామోదర్ అనే ఫొటోగ్రాఫర్ బెస్ట్ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ జాతీయ అవార్డు -2023 అందుకున్నారు. ఈమేరకు ఈనెల 29న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమి 6వ తెలంగాణ రాష్ట్ర కాన్ఫరెన్స్‌లో బీఎస్పీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతల మీదుగా అవార్డును అందుకున్నారు. ప్రతి ఏటా ఉద్యమ కారులకు, సంఘ సేవకులకు, కవులకు, రచయితలకు, స్వచ్ఛంద సేవకులకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలిపారు. జాతీయ అవార్డు అందుకున్న దామోదర్‌కు పారిశ్రామిక ప్రాంత ఫొటో, వీడియో గ్రాఫర్లు అభినందనలు తెలిపారు.

## ఇద్దరికి జైలు

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 30: డ్రంక్అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారులు చంటి శ్రీకాంత్, హర్షన్ సాయిరాంకు సోమవారం గోదావరిఖని రెండో అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటే శ్ దుర్వ ఐదు రోజుల జైలుశిక్ష విధించినట్లు రామగుండం ట్రాఫిక్ సీఐ టీ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. డ్రంక్అండ్‌డ్రైవ్‌లో పట్టుబడటంతో న్యాయమూర్తి ముందు హాజరు పరిచగా జైలుశిక్ష విధించినట్లు సీఐ తెలిపారు.

## పోస్టర్ విడుదల



పోస్టర్ విడుదల చేస్తున్నఎమ్మెల్యే కోరుకంటి చందర్.

కోల్‌సిటీ, అక్టోబర్ 31: త్వరలో నిర్వహించనున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెజీషియన్ అసోసియేషన్ సిల్వర్ జూబ్లీ వేడుకల పోస్టర్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సోమవారం విడుదల చేశారు. ముందుగా గోదావరిఖని ఇంద్రజాలికులు ఎమ్మెల్యే చందర్‌ను శాలువాతో సన్మానించారు. ఈ అసోసియేషన్ ఏర్పాటై 25 సంవత్సరాలు పూర్తి కావడం, వేడుకలు నిర్వహించుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. ఉమ్మడి జిల్లా అంటేనే కళలకు కాణాచిఅని, గోదావరిఖని పేరును రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిలిపిన ఇంద్రజాలికులు మన ప్రాంతం వారే కావడం గర్వకారణమనానరు. ఈ వేడుకలకు తనవంతు సహాయ, సహకారాలు అందిస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మేజిక్ రాజా, ప్రధాన కార్యదర్శి యతిరాజ్, సభ్యులు మేజిక్ హరి, రత్నాకర్ గౌడ్, గోపి తదితరులున్నారు.

## అవినీతిరహిత సింగరేణే లక్ష్యం

యైటింక్లయిన్ కాలనీ, అక్టోబర్ 30 :అవినీతిరహిత సింగరేణే లక్ష్యంగా ప్రతి ఉద్యోగి విధులు నిర్వహించాలని ఇన్‌చార్జి జీఎం కే శ్రీనివాస్ రెడ్డి సూచించారు. విజిలెన్స్ అవగాహన వారోత్సల్లో భాగంగా జీఎం కార్యాలయ సిబ్బందితో సోమవారం విజిలెన్స్ ప్రతిజ్ఞ చేయించి మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం సంస్థలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేకంగా విజిలెన్స్ విభాగాన్ని ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ప్రతి ఉద్యోగి అవినీతికి తావులేకుండా నిబద్ధతతో పని చేయాలని సూచించారు. సంస్థలో బొగ్గు రవాణా, వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్, కొనుగోల్లో రివర్స్ టెండరింగ్‌తోపాటు అన్‌లైన్ బుకింగ్ వంటి ఆధునాతన సాంకేతిక విధానాన్ని అమలు చేస్తూ అవినీతి నిర్మూలనకు కృషి చేస్తున్నామని తెలిపారు. అవినీతి గురించి మౌనంగా ఉండడం పరోక్షంగా అవినీతికి దోహదపడినట్టేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(ప) జీ. రాజేంద్రప్రసాద్, ఐఈడీ మురళీకృష్ణ, డీజీఎం (పై) వెంకటరామచంద్ర, పీఎం అనిల్ కుమార్, డీవైపీఎం వేణుగోపాల్, వంశీధర్, సంక్షేమాధికారులు సురేందర్, ఓంకారిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడికి సన్మానం

జ్యోతినగర్(రామగుండం), అక్టోబర్ 30: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యునిగా ఇటీవల నియామితులైన కొంకటి లక్ష్మీనారాయణను ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సన్మానించింది. సోమవారం కొంకటి లక్ష్మీనారాయణ స్వగృహంలో కలిసిన నాయకులు సన్మానించి అభినందనలు తెలిపారు. ప్రైవేట్ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు.ఇక్కడ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కేఎస్ నందు, వర్కింగ్ ప్రెసిడెంట్ కన్నూరి లక్ష్మణ్‌రావు, తదితరులు ఉన్నారు.

## సీఎంపీఎఫ్ కయమిషనర్‌తో జీఎం సమీక్ష

యైటింక్లయిన్ కాలనీ, అక్టోబర్ 30 : సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఇన్‌చార్జి జీఎం కే శ్రీనివాస్ సీఎంపీఎఫ్ కమిషనర్ హరిపచౌరీతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో సిబ్బందితో కలిసి సీఎంపీఎఫ్ రికవరీ, చిట్టీల పంపిణీతోపాటు షెడ్యుల్-సీ ప్రకారం షెడ్యూల్డ్ రికార్డులో నామినీ లేకుంటే సంస్థ ధ్రువీక రించిన వ్యక్తికి డబ్బులు ఇచ్చే విధానంపై చర్చించారు. పీఐడీపీఐకి సమస్యలను ఫిర్యాదు చేసే విధానంలో సందేహాలను నివృత్తి చేశారు. డీజీఎం(ప) జీ. రాజేంద్రప్రసాద్, ఐఈడీ మురళీకృష్ణ, డీజీఎం (పై) వెంకటరామచంద్ర, పీఎం అనిల్ కుమార్, డీవైపీఎం వేణుగోపాల్, వంశీధర్, సంక్షేమాధికారులు సురేందర్, ఓంకారిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఒకరిపై కేసు

జ్యోతినగర్, అక్టోబర్ 30: ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లో ఆదివారం రాత్రి బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజా అంకితయాత్ర సభలో ఎన్టీపీసీ టీటీఎస్‌కు చెందిన పులికంటి రామకృష్ణ అనే ఎన్టీపీసీ కాంట్రాక్ట్ సూపర్‌వైజర్ సభబూ వేదికపై కొడిగుడ్డు విసిరారు. దీంతో ఎన్టీపీసీ పోలీసులు సోమవారం రామకృష్ణపై కేసునమోదు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చేపట్టిన సభలో ప్రజాశాంతికి భంగం కలిగించారని స్థానిక బీఆర్ఎస్ నాయకులు బుర్ర శంకర్‌గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామకృష్ణపై కేసునమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## రక్షణపై నిర్లక్ష్యం వద్దు

యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 30 : పని స్థలాల్లో ఉద్యోగులు రక్షణపై నిర్లక్ష్యం చూపవద్దని ఎస్ఓటు డైరెక్టర్ (ఆపరేషన్), రక్షణ కమిటీ కన్వీనర్ సుషాంతాసహ అన్నారు. సోమవారం ఆర్జీ-2 ఏరియాలోని ఎంవీటీసీలో 54వ వార్షిక రక్షణ వారోత్సవాల్లో భాగంగా ఎంవీటీసీని తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. నేర్చుకున్న ప్రతి విషయాన్ని ఉద్యోగులు పని స్థలాల్లో అమలు చేస్తూ ప్రమాదాలు జరుగకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఉద్యోగులు ప్రదర్శించిన నాటిక ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇనచార్జి జీఎం కే. శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు జేఎ హుస్సేన్, టీమహేశ్వర్, ఎల్లందు అబ్దుల్ సలీం, జీ. రవీందర్, శ్రీరంగా రెడ్డి, నాగెల్లి సాంబయ్య, మహేశ్, కిషోర్, సతీష్ కుమార్, తిరుపతి పాల్గొన్నారు.

## మెదక్ ఎంపీపై దాడి సరికాదు



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

గోదావరిఖని, అక్టోబర్ 30: మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన కత్తి దాడిని రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం బీఆర్ఎస్ తీవ్రంగా ఖండించింది. ప్రజల ఆశీర్వాదాన్ని నమ్ముకోవాల, వారు వేసే ఓటు ఆధారంగా గెలవాలని బీఆర్ఎస్ బలంగా నమ్ముతున్నదన్నారు. దురదృష్టవశాత్తు కొందరు ఓట్లకు బదులు కత్తులు, హింసను నమ్ముకుంటున్నారని విమర్శించారు. ప్రభాకర్ రెడ్డిపై జరిగిన హత్యాయత్నాన్ని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని పిలుపునిచ్చారు. గుండాయిజం, రౌడీయిజంతో బెదిరించి ఎన్నికలలో గెలవలేరని గుర్తుంచుకోవాలన్నారు. హింసకు తెరలేపడం అత్యంత దుర్మార్గమని అన్నారు. ప్రభాకర్ రెడ్డిపై జరిగిన దాడిని ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు మూల విజయారెడ్డి, మాదాసి రామ్మూర్తి, మురళీధర్ రావు, పర్లపల్లి రవి, తోడేటి శంకర్, కుంట సాయి, పుట్ట రమేశ్, రవితేజ, కొంరయ్యలు ఉన్నారు.

## ఎన్టీపీసీలో పోలింగ్ అధికారులకు శిక్షణ

జ్యోతినగర్, అక్టోబర్ 30: తెలంగాణ అసెంబ్లీ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులైన పీఓ, ఏపీఓ, ఓపీఓ అధికారులకు సోమవారం ఎన్టీపీసీ ఈడీసీ అడిటోరియంలో శిక్షణ కార్యక్రమం జరిగింది. జిల్లా స్థాయి పోలింగ్ శిక్షణ అధికారులు పోలింగ్ విధి విధానాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌తో అవగాహన కల్పించారు. ఈవీఎం, వీవీ ఫ్యాడ్‌ల ఫారంను పూరించడం, పోలింగ్ కంపార్డుమెంట్ జాగ్రత్తలు, ఓటరు స్లిప్‌లు, ఓటరు సీరా మార్కుల తనిఖీని వివరించారు. ఈ కార్యక్రమానికి రామగుండం నియోజకవర్గ అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రామగుండం, అంతర్గాం, పాలకుర్తి తహాశీల్దార్లు, జీ కుమారస్వామి, రామోహ్మన్‌రావు, జ్యోతి, డిప్యూటీ తహాశీల్దార్ కిరణ్‌కుమార్, రామగుండం మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర్, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

## ఆర్జీ-1లో విజిలెన్స్ వారోత్సవాలు

గోదావరిఖని, అక్టోబర్ 30:సింగరేణి ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను సోమవారం ప్రారంభించారు. ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. అవినీతి తిరస్కరించండి, దేశం పట్ల నిబద్ధత కలిగి ఉండండి అనే నినాదంఓత ఈ సంవత్సరం విజిలెన్స్ వారోత్సవాల ఉద్దేశమని, ఎన్నో సహజ వనరులు అపరిమితమైన మానవ వనరులు ఉండి కూడా మనదేశం తగినంత వేగంగా అభివృద్ధి చెందకపోవడానికి కారణం అవినీతి ఒక ముఖ్య కారణమన్నారు. అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లలో విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం రాంమోహన్, డీవైపీఎం నరేన్ చక్రవర్తి, అధికారులు ధనలక్ష్మీ, రాజం, ఆంజనేయులు, బాల సుబ్రమణ్యం, శ్రీనివాస్, వీరారెడ్డి, సారంగపాణి ఉనారు.

## కరాటేలో ప్రతిభ విద్యార్థులకు అభినందనలు

జ్యోతినగర్, అక్టోబర్ 30: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయిలో ఆదివారం రాత్రి ఎన్టీపీసీ టీవీ గార్డెన్‌లో జరిగిన ఎంపిక పోటీల్లో స్థానిక టీటీఎస్‌లోని సచ్‌దేవ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ విద్యార్థులు ఎం ముక్తిశ్రీ(ఏడో తరగతి), బీ దేవేంద్ర(పదో తరగతి) విద్యార్థులు అండర్ 14, 17 విభాగాల్లో బంగారు పథకాలు సాధించారు. ఈ మేరకు సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేత విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ జ్ఞానచంద్, హెచ్‌ఎం ఆరన్ జ్యోతి, ఉపాధ్యాయులు అభినందించారు.

## మీల్స్ ఆన్ వీల్స్

కోల్‌సిటీ, అక్టోబర్ 30: లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ సేవా కార్యక్రమం చేపట్టారు.తానిపర్తి భాను-మమత రావు దంపతుల కుమారుడు సాయి విరాజ్ జన్మదినం పురస్కరించుకొని సోమవారం గోదావరిఖని నగరంలో దాదాపు 200 మందికి అన్నదానం చేశారు. క్లబ్ బాధ్యులు మాట్లాడుతూ నిరుపేదలకు అన్నప్రసాద వితరణ విజయవంతంగా సాగడానికి సహకరిస్తున్న క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు కోశాధికారి లయన్ మనీషా అగర్వాల్, బంక రామస్వామి, తిలక్ చక్రవర్తి సభ్యులు పాల్గొన్నారు.